

Seshendra's mother Ammayamma (sitting)
with (from left) her youngest daughter Devasena, daughter-in-law (Seshendra's wife) Janaki, son Seshendra, Husband Subrahmanyam, Youngest son Rajasekharam and elder daughter Anasuya in 1949 at Seshendra's house at Thotapalli Gudur Village, Nellore District, Pin-524 311. A.P. India.

Adhunika Mahabharatham

Poetry

Seshendra Sharma

1st Edition : 1985
2nd Editon : 1992
3rd Revised Edition : 1993
4th Edition : 2016

copyrights:Saatyaki S/o Seshendra Sharma
saatyaki@gmail.com,
+91 - 94410 70985
77029 64402

Price :Rs.400/-

*This book is
e-published, e-book
is online @ kinige.com*

Available :
Nava Telangana(T.S), Vishalandra (A.P) all branches
Mana Telangana (T.S), Prajashakthi (A.P) all branches
Navodaya Book House, Hyderabad & Other Book Centers

DTP & Page Layout : Vootukuri Kishore Reddy
Cover Design :
Poet's Portrait : PAUL KOUYIOUMTZIS
Art Work : Goli Sivaram
Page Layout : Venkat Attaluri

Printed :
Kala Jyothi Process
RTC X Roads
Musheerabad
Hyderabad : India

Published by :
Gunturu Seshendra Sharma
Memorial Trust
Hyderabad : India

# శేషేంద్ర జీవన రేఖ

20th October 1927 - 30th May 2007

పుట్టిన ఊరు : నాగారాజుపాడు గ్రామం, నెల్లూరు జిల్లా, ఎ.పి.
తల్లిదండ్రులు : గుంటూరు సుబ్రహ్మణ్యం, అమ్మాయమ్మ
తోబుట్టువులు : అనసూయ, దేవసేన, రాజశేఖరం
భార్య : జానకి
కూతుళ్ళు : వసుంధర, రేవతి
కుమారులు : వనమాలి, సాత్యకి

*B.A : A.C. College : Gunturu : A.P*
*Law : Madras University . Madras : Tamil Nadu*
*Municipal Commissioner (37 Years), Government of Andhra Pradesh*

## మన కథకులు

"ఆయన రూపం సుందరం, మాట మధురం, కవిత్వం రసభరితం. అలంకారశాస్త్రాలను ఔపోసన పట్టిన పండితుడు మంచి వక్త, వ్యాసం, విమర్శ.. ఏది రాసినా ఆయన ముద్ర ప్రస్ఫుటం. ఆయనది విశ్వమానవ దృష్టి. పాన పీన ఆహార విహారాల నుంచి నిత్యనైమిత్తిక కార్యాచరణలు, ఆలోచనలు... అన్నింటా ఆయన సంప్రదాయ, ఆదునిక తత్వాల మేళవింపు. 'సర్వేజనా స్సుఖినోభవంతు' అన్నది ఆయన ఆత్మనినాదం, ఘోషం. ఆత్మీయులకు, అభిమానులకూ ఆయన శేషేన్, శేషేంద్ర అటూ ఇటూ బంధుత్వాలను తగిలిస్తే ఆయన పేరు శేషేంద్ర శర్మ......"

– ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక
(21 ఆగస్టు, 2000)

***

# సంస్మరణ

ప్రముఖ సాహితీవేత్త గుంటూరు శేషేంద్ర శర్మ (79) మే 30 రాత్రి మరణించారు. ఆయన 1927లో నెల్లూరులో తోటపల్లి గూడూరు గ్రామంలో జన్మించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో డిప్యూటీ మునిసిపల్ కమీషనర్‌గా పనిచేశారు. 'నా దేశం – నా ప్రజలు' 'శేషజ్యోత్స్న', 'రక్తరేఖ', 'గొరిల్లా', 'ఆధునిక మహాభారతం', 'జనవంశం', 'రుతుఘోష', 'మండేసూర్యుడు', 'స్వర్ణహంస', 'రామాయణ రహస్యాలు' వంటి రచనలు చేశారు. 'కవిసేన మేనిఫెస్టో' ఆయన సుప్రసిద్ధ రచన. ఆయన సాహిత్యకృషికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. 1994లో తెలుగు విశ్వవిద్యాలయం ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసింది. కవిత్వం, సాహిత్య విమర్శ ఇతర వచన రచనలన్నీ కలిపి 40కి పైగా పుస్తకాలు వచ్చాయి.

ధన్‌రాజ్‌గిరి సాహచర్యంతో రాణివాసానికి వెళ్ళి సాహిత్య సామ్రాట్‌గా మారినట్లు కనిపించినా, ఆయన చివరి దాకా ఎస్టాబ్లిష్‌మెంట్‌కు దూరంగానే ఉన్నారు. ఉద్యోగం తొలిరోజుల్లో శ్రీకాకుళం జిల్లా ఉద్యోగ సంఘాన్ని ఐ.వి. సాంబశివరావుతో కలిసి నిర్మాణం చేసి కమ్యూనిస్టుగా ముద్రపడి ఆయనను నిర్బంధ పదవీ విరమణకు గురిచేసింది. 1955 ఆంధ్రా ఉప ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ వైపు నిలబడిన శ్రీశ్రీ దాదాపు మతిస్థిమితం కోల్పోయినప్పుడు ఆయనకు అండగా కవిత రాసి ఓటమి తాత్కాలికమే అని ప్రోత్సహించిన కవి శేషేంద్ర. ఇంక 1991 నుంచి గల్ఫ్ యుద్ధాన్ని ఖండిస్తూ అమెరికా సామ్రాజ్యవాదాన్ని స్థిరంగా వ్యతిరేకించిన శేషేంద్ర 'నీతులు చెప్పే అమెరికా – ఇదీ నీ చరిత్ర' అని వ్యాస సంపుటి వలువరించారు. ఆయన మరణానికి 'వీక్షణం' తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తోంది.

వీక్షణం

రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక

జూలై 2007

# *Gunturu Seshendra Sarma: an extraordinary poet-scholar*

One of the ironies in literature is that
he came to be known more as a critic than a poet

HYDERABAD: An era of scholastic excellence and poetic grandeur has come to an end in the passing away of Gunturu Seshendra Sarma, one of the foremost poets and critics in Telugu literature.

His mastery over western literature and Indian `Alankara Sastra' gave his works a stunning imagery, unparalleled in modern Indian works. One of the ironies in literature is that he came to be known more as a critic than a poet. The Central Sahitya Akademi award was conferred on him for his work `Kaala Rekha' and not for his poetic excellence.

The genius in him made him explore `Kundalini Yoga' in his treatise on Ramayana in `Shodasi' convincingly. His intellectual quest further made him probe `Naishadha Kaavya' in the backdrop of `Lalita Sahasra Naamavali', `Soundarya Lahari' and `Kama Kala Vilasam' in `Swarna Hamsa'.

Seshendra saw the entire universe as a storehouse of images and signs to which imagination was to make value-addition. Like Stephene Mallarme who was considered a prophet of symbolism in French literature, Seshendra Sarma too believed that art alone would survive in the universe along with poetry. He believed that the main vocation of human beings was to be artists and poets.

His `Kavisena Manifesto' gave a new direction to modern criticism making it a landmark work in poetics. Telugus would rue the intellectual impoverishment they suffered in maintaining a `distance' from him. Seshendra could have given us more, but we did not deserve it! The denial of the Jnanpeeth Award to him proves it.

Friday, June 01, 2007

THE HINDU
INDIA'S NATIONAL NEWSPAPER SINCE 1878

# మనకాలపు మహాకవి శేషేంద్ర

ఆచార్య శిఖామణి
కవి విమర్శకులు
విశ్రాంత ఆచార్యులు
తెలుగు విశ్వవిద్యాలయం

******

శేషేంద్ర 89వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సులో శేషేంద్ర శర్మ కవిత్వంపై కీలక ప్రసంగం చేయవలసిందిగా ఆహ్వానించిన నిర్వాహకులకు ముఖ్యంగా మిత్రులు సాత్యకి గారి కృతజ్ఞతలు తెలియ చేసుకుంటున్నాను. కృష్ణశాస్త్రి గారు తమ వ్యాసం 'అప్పుడు పుట్టి వుంటే'లో అష్టదిగ్గజ కవుల కాలంలో తాను పుట్టి వుంటే భువన విజయంలో తన స్థానం అల్లసాని పెద్దనగారి సరసన అని రాసుకున్నట్టు గుర్తు. కవిత్రయాన్ని, ప్రబంధ కవులనూ, వాగ్గేయకారులనూ చూడలేదు కానీ, నా అదృష్టం కొద్దీ గుంటూరు శేషేంద్ర శర్మ గారిని చూసాను. వారిని చూడటంతో పూర్వ కవులను చూడలేదన్న బెంగ నాలోంచి పోయింది. ఆరడుగుల ఆజానుబాహువు, స్ఫురద్రూపి, దబ్బ పండుఛాయ, పాండిత్యంతో వెలిగిపోయే ముఖవర్చస్సు. సంప్రదాయమైన కట్టు, ముఖం మీద ఎప్పుడూ వెలిగే చిరునవ్వు! ఆయన్ను చూశాక బహుశా శ్రీనాథుడు కూడా ఇలాగే వుండి ఉంటాడనిపించింది.

అంతకు ముందు ఆయన కవిత్వాన్ని చదువుకున్నా, ప్రత్యక్షంగా ఆయన్ను చూసింది ఆంధ్ర విశ్వవిద్యాలయంలో. అప్పట్లో కొర్లపాటి శ్రీరామమూర్తి గారి పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన సాహిత్య సదస్సులో ఆయన తులనాత్మక సాహిత్యంపై కీలక ప్రసంగం చేయడానికి వచ్చారు. ఆనాటి ఆయన ప్రసంగం శ్రోతలను మంత్రముగ్ధులను చేసి ఆనంద పారవశ్యంలో ఓలలాడించింది. నా మొదటి కవితా సంపుటి మువ్వలచేతికర్ర ఆయనకు పంపించినప్పుడు మంచి ఉత్తరం రాసారు. కవిత్వం కానిదేదీ మీ కవిత్వంలో లేదని. మహాకవి నుండి ఆ మాట పొందినందుకు పొంగిపోయాను. ఆ తర్వాత రెండు మూడుసార్లు హైదరాబాదులో కలిసినప్పుడు, నా పేరు చెప్పి, నమస్కారం పెడితే, ఓ! మీరు

తెలియకేం! మీ చేతిలో ఏదో కర్ర వుండాలి? ఏమిటది. అని చమత్కారంగా అడిగేవారు. మువ్వల చేతికర్ర అని సమాధానం చెబితే ముసిముసిగా నవ్వుకుంటూ ముందుకు నడిచేవారు!

శేషేంద్ర శర్మ విప్లవ కవిత్వ అంత్యయుగంలోనూ అనుభూతి కవిత్వ ఆరంభయుగంలోనూ రెంటికీ మధ్య వారధిగా, అనుసంధానకర్తగా వ్యవహరించిన కవి. 'సామాజిక స్పృహ' పేరుతో విప్లవ కవిత్వం – వస్తువు మీద పెట్టినంత శ్రద్ధ, భాషా శిల్పాల మీద పెట్టలేదు. మరొక పక్క అమర వీరుల స్మృతిగీతాలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్న కాలం – శ్రీశ్రీ గేయఫణితి అందిపుచ్చుకుని శివసాగర్ ఉద్యమం నెల బాలుడై దినదిన ప్రవర్ధమానమౌతున్న కాలం, అటు వచన కవిత్వంలో త్రిపురనేని శ్రీనివాస్, విమల, సౌదా వంటి వారు ఈ అపవాదును మినహాయింపుగా కవిత్వం రాస్తున్నారు. 'సామాజిక స్పృహ' అన్న అరిగిపోయిన పదబంధాన్ని శేషేంద్ర తీవ్రంగా నిరసించారు. ఒకదశలో అసహ్యించుకున్నారు. ఇప్పుడు కావాల్సింది 'సాహిత్య స్పృహే' కానీ 'సామాజిక స్పృహ కాదనీ, నువ్వు ఎంత గొప్ప విషయాన్ని చెప్పినా ప్రాథమికంగా అది సాహిత్యం అయి ఉండాలన్నది ఆయన భావన. సాహిత్య స్పృహలేని వాడు సాహిత్య రంగంలో వట్టి న్యూస్ పేపర్ బాయ్ అన్నది ఆయన అభిప్రాయం.

అందుకు ఆయన దేశ దేశాల కావ్య లక్షణాలను, సాహిత్యోద్యమాలను క్షుణ్ణంగా అధ్యయనంచేసి భారతదేశ సాహిత్య చరిత్రలోనే అపురూపం అనదగిన 'కవిసేన మేనిఫెస్టో' గ్రంథాన్ని రూపొందించారు. 'కవిసేన' పేరుతో సంస్థను స్థాపించి, ఈ దేశానికి కావాల్సింది. వైజ్ఞానిక నాయకత్వమేగానీ, రాజకీయ నాయకత్వం కాదని నిర్ద్వందంగా ప్రకటించారు.

ప్రౌఢ పద్య కావ్యాలు రాసే దశనుండి వచన కవిత్వంవైపు ఆయన మళ్లడం సాహిత్యంలో ప్రజాస్వామిక భావాలను పెంపొందింపచేయడమే! ప్రాచ్య, పాశ్చాత్య కావ్యాలను, కావ్య కళాతత్వ సిద్ధాంతాలను ఔపోస పట్టిన శేషేంద్ర  వేళ్లు సంప్రదాయంలోనూ, ఆయన శిరస్సు ఆధునికతలోనూ ఉంది. అందుకే ఆయన కవిత్వానికి అంతబలం! కట్టమంచి రామలింగారెడ్డి కవిత్వానికి గీటురాయి ఇమాజినేషన్ అనిచెప్తే, శేషేంద్ర దానికి సౌందర్యాన్ని కూడా జోడించారు. అందుకే

శేషేంద్ర కావ్యాలు గొప్ప ఊహాశాలిత్వంతోను, సౌందర్యంలోనూ తొణికిసలాడుతాయి. అందుకు ఆయన కావ్యాల్లో ఉదాహరణలు కోకొల్లలు!

శేషేంద్ర తన జీవితకాలంలో రాసిన అనేక కావ్యాలను 'ఆధునిక మహాభారతం'గా గుదిగుచ్చి ప్రకటించారు. దీని గురించి శేషేంద్ర ఏమంటున్నారో వినండి "నేను నా జీవితంలో అనేక కావ్యాలు రాయలేదు రాసింది ఒకే కావ్యం. దాని పేరు నా దేశం నా ప్రజలు. దాని వర్తమాన నామాంతరం 'ఆధునిక భారతం'. ఆ కావ్యం యొక్క భాగాలు అప్పుడప్పుడూ రాస్తూ వచ్చాను. భిన్న భిన్న నామకరణాలతో అప్పుడప్పుడు వచ్చిన ఆ భాగాలే సంపూర్ణ కావ్యంలో పర్వాలుగా ప్రత్యక్షమౌతున్నాయి" అని అంటూ ఆధునిక మహాభారతాన్ని పది పర్వాలుగా విభజించారు. కవి అంటే 'కష్టజీవి'కి ఇరువైపులా వుండే వాడని ఆధునికుల నిర్వచనం. శేషేంద్ర కాలంలో నిరంతర శ్రామికుణ్ణి చూస్తున్నాడు-

లేస్తోంది ఉషఃకాంతుల్లోంచి ఒక హస్తం
ఆహస్తం, కాలం అనే నిరంతర శ్రామికుడి సమస్తం

నా దేశం నా ప్రజలు కావ్యంలో ప్రారంభ వాక్యాలు ఇవి. కవులు, కవిత్వం ఎవరి కోసం? ప్రజల కోసం అంటారు శేషేంద్ర – తన కవిత్వం నిండా ప్రజలను పలవరిస్తారు, ప్రజలకోసం పరితపిస్తారు –

నదులు, కవులు భూగోళపు రక్తనాళాలు
నదులు ప్రవహిస్తాయి కవితల్లా
పశువుల కోసం, పక్షుల కోసం, మనుష్యుల కోసం
నదులు కనేకలలు ఫలిస్తాయి పొలాల్లో
కవులు కనే కలలు ఫలిస్తాయి మనుషుల్లో

వ్యాఖ్యాన నిరపేక్షాలయిన ఈ పంక్తుల వెనక భారతీయ ఆర్షధర్మ స్ఫూర్తి వుంది. 'పరోపకారాయ ఇదం శరీరం' పూర్వపు రుషి ప్రోక్తమైన శ్రుతికి ఇది ఆధునిక కవితాభి వ్యక్తి. మరి కవిత్వం ఎలా ఉండాలి? అది ఎవరికోసం ఉండాలి అనే అంశాలను శేషేంద్ర అన్వేషించి జవాబులు కనుగొన్నాడు. దాని సారాంశమే ఈ కవితా పంక్తులు –

ఒక అందమైన పోయెం అంటే
దానికి ఒక గుండె వుండాలి
అది కన్నీరు కార్చాలి
పీడితుల పక్షం వహించాలి

కవిత్వానికి ఒక గుండెకాయ, దానికి కన్నీరు, ఆ కన్నీరు పీడితుల పక్షం వహించాలనడం – కవి చాలా స్పష్టంగా, ధృడంగా, నిశ్చయంగా పీడితుల పక్షం వహించాడనడానికి నిదర్శనంపై కవితా పంక్తులు! శేషేంద్ర ప్రాథమికంగా భారతీ–య తాత్విక చింతన నుండి బయలుదేరినా ప్రపంచ దర్శనాలను అధ్యయనంచేయడం, మరీ ముఖ్యంగా మార్క్సిజంపట్ల గాఢానురక్తి కలిగి ఉండటం ఆయన కావ్యాలలో అనేక సందర్భాల్లో గమనించవచ్చు. ఈ పంక్తులు చూడండి:

"ఎవరు ఏడవగలరు మరొకడికోసం
నీ కోసం ఏడ్చేవాడికి నువ్వు ఋణగ్రస్తుడివి
మార్క్సుకు ఈ శతాబ్దపు అన్నార్తులందరూ రుణగ్రస్తులు"

తెలుగులో ఏ మార్క్సిస్టు మేధావీ, విప్లవకవీ అనలేని గొప్ప మాటలు అన్నారు శేషేంద్ర. ప్రపంచ కార్మికులారా! ఏకంకండి! పోయేదేమీ లేదు సంకెళ్లు తప్ప" అని మార్క్స్ మహోపాధ్యాయుడు ఇచ్చిన పిలుపు ప్రపంచ కార్మికులను సంఘటితం చేసిన ఒక అపూర్వ చారిత్రక సన్నివేశానికి కవితా రూపంపై వాక్యాలు! ఇంకా ఈ దేశం ఒక బుద్ధుడు, ఒక పూలే, ఒక అంబేద్కరు, ఒక మార్క్సు అందరి వారూ కావాల్సిన ఒక అనివార్యతను ఎదుర్కొంటూనే ఉంది. ఆయా ఆర్థిక, సామాజిక వరణాలను దాటి ఆయా వర్గాలు, ఆయా కులాలు డిస్‌క్వాలిఫై మరియు డీ–క్యాస్ట్‌ఫై కావాల్సిన అవసరం ఉంది. అది జరగనంత కాలం ఆయా ఉద్యమాలు, అవి నిర్వహించే వారి ఉనికిని, అస్తిత్వాన్ని కాపాడటానికి పనికివస్తాయి కానీ, మార్క్సిజం, లేదా అంబేద్కరిజం అమలు కార్యాచరణకు కించిత్తు కూడా దోహదపడవు.

అందుకే శేషేంద్ర "నా కవిత్వం మనిషికి కేవలం ఒక డిఫెన్సు" అన గలిగారు. ఈ ప్రకృతిలోని జంతుకోటిలో మనిషి ఒక భాగం మాత్రమే! కానీ మనిషి ప్రకృతి నుండి వేరు పడి, తను ఉన్నతుడిననీ, ప్రకృతి తన కోసమే ఉన్నదనే అపోహలో విహరిస్తున్నాడు. ప్రకృతిని అధిగమించానన్న మనిషి ప్రకృతిలోని ఇతర చరాచర జీవజాలంలా ఆనందంగా బతుకుతున్నాడా? లేదని చెబుతున్నాడు శేషేంద్ర కవి!

"వేళ్లు కాళ్లయి నడిచే చెట్టు మనిషి
చెట్టుగా వుంటే ఏడాదికి ఒక వసంతమన్నాదక్కేది
మనిషినై అన్ని వసంతాలూ కోల్పోయాను"

అనడానికి గొప్ప ప్రకృతి అన్వేషకుడు, పర్యావరణ ప్రేమికుడు, అంతకుమించి మనిషి డొల్లతనాన్ని తన ఎక్స్‌రే కళ్లతో ఆవిష్కరించగలిగే గొప్పశాస్త్రవేత్తా కావాలి! శేషేంద్ర ఇవి అన్నీనూ! అందుకే అంతటి మాట అనగలిగాడు! ఇది చెట్టు గొప్పతనమా? మనిషి పతనమా? పాఠకుడు ఆలోచించాల్సిన ఫజిల్ !

కవి ఎంత సామాజికుడైనా, మరెంత వాస్తవికతా వాదైనా, కవిత్వం ఊహించనిదే సాధ్యపడే దినుసు కాదు – అందుకు అతను ఒకోసారి స్వప్నలోక సంచారికాక తప్పదు ఆ ఉద్వేగంలో, ఆ భావావేశంలో అతనో అందమైన వాగ్దానం చేస్తున్నాడు –

"కాలాన్ని నా కాగితం చేసుకుంటా
దాని మీద లోకానికి ఒక స్వప్నం రాసి ఇస్తా
దానికింద నా ఊపిరితో సంతకం చేస్తా"

స్వప్నాలు మానవ మనుగడకు ఉత్ప్రేరకాలు! దాని నుండే మానవులు ఉత్తేజాన్ని ఉత్సాహాన్ని పొందుతారు. జీవితంలో ఎప్పుడైనా ఒక గొప్ప సంఘటన, గొప్ప విజయం తారసపడితే, దీన్ని గతంలో మనం కలగన్నామా అని బేరీజు వేసుకోవడం రివాజు. అందుకే భారతరత్న అబ్దుల్ కలాం 'కలలు కనండి' అని యువతకు సందేశం యివ్వడం–

# మండే సూర్యుడు

ఆచార్య ననుమాస స్వామి
కవి విమర్శకులు
విశ్రాంత ఆచార్యులు
ఉస్మానియా విశ్వవిద్యాలయం

******

తెలుగు సాహిత్యంలో కావ్యాలకంటే ఎక్కువగా కావ్యేతిహాసాలే విలువల్ని పోషించుకుంటూ వచ్చాయి. ఆధునిక కవిత్వంలో కావ్యేతి హాసాలు లేని లోటుని తీర్చిదిద్ది "ఆధునిక మహాభారతం" రచించారు శేషేంద్ర శర్మ. వచన కవితా వాహిక ద్వారా ఒక అద్భుత విశ్వమానవ కథాకావ్యాన్ని సృష్టించి చరిత్రలో నిలిచారు. వీక్షించిన దృశ్యాలన్నిటిని ప్రతీకలుగా చేసి చక్కని ఉపమానాలతో రసరంజితం చేసే కళామార్గాన్ని కవిత్వానికి కొత్త పుటంలా చుట్టారు. కళాత్మక అంశాలను వినూత్న భావచిత్రాల్లో చొప్పించి దానికొక కళాతత్వసూత్రాన్ని కల్పించిన కళా తపస్వి ఆయన. సిద్ధాంత రాద్ధాంతాలతో కవిత్వం పల్చబడి పోతుంటే దానికి ఓ ప్రక్రియ చికిత్సచేసి చిక్కబరిచిన ఇంద్రజాలికుడాయన. శేషేంద్ర మాయాజాలంతో ఆధునిక మహాకావ్యేతిహాసాన్ని రూపొందించిన పథనిర్దేశికుడాయన. ఆయన సృజన శక్తి అపురూపమైంది. ఆయన ప్రయోగశీలత అనితర సాధ్యమైంది. ఆధునిక కవితా యుగంలో నూతన శకాన్ని నెలకొల్పిన కవి గుంటూరు శేషేంద్ర శర్మ. 1927 అక్టోబర్ 20వ తేదీన నెల్లూరు జిల్లాలో ఆయన జన్మించారు. చిన్ననాటి నుంచే కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితుడైనాడు. అభ్యుదయ కవిగా ఆవిర్భవించి 1964 నాటికి విప్లవ కవిగా పేరు తెచ్చుకొన్నారు. సమకాలీనంగా సాగుతున్న సాయుధ పోరాటానికి ప్రతీకగా కవిసేనని సమీకరించి 'నేనుసైతం' అంటూ అరుణోదయాన్ని కలగన్నాడు. ఆయన వ్యక్తిత్వంలో పరస్పరమైన వైరుధ్యాలుండేవి. విప్లవ సిద్ధాంతాల ద్వారా ప్రభావితుడైన ఆయన పేదల పక్షపాతిగా ఉండడం, విశ్వనాథ ప్రభావం వల్ల నవ్య సంప్రదాయవాదిగా నిలువడం ఆయనకే సాధ్యమైంది. రాజకీయ సిద్ధాతపరంగా కమ్యూనిస్టుగాను, సాహిత్యపరంగా ఏకాకిగానూ నిలిచి పోయారు.

నోబెల్ అవార్డు కోసం ఆయన పేరు సిఫారస్ చేసినప్పటికీ బహుమతిని అందుకో లేకపోవడం తెలుగువారి దురదృష్టం. విశ్వకవి శేషేంద్ర 2007 మే 30నాడు మరో ప్రపంచాన్ని సృష్టించడానికి మనల్ని విడిచి వెళ్లిపోయారు. ఆయన కవితా ప్రస్థానంలో మహోన్నత దశ ఒకటే. అదే ప్రయోగదశ. దాని అంతరంగంలోంచి ఉద్భవించిందే 'ఆధునిక మహాభారతం'. తాను ఏర్పరచుకొన్న దృక్పథంలోంచి సృజించబడ్డ కవిత్వంలోని విలువల్ని, రూపాల్ని వస్తువు లాంటి కవితా సామగ్రిని కవి ఆలోచనలే నిర్దేశిస్తాయనేది శేషేంద్ర శర్మ పట్ల రుజువైంది.

సాహిత్య ప్రస్థానం : శేషేంద్ర సాహిత్య జీవితం ఆయన 20 ఏండ్ల వయ-స్సులోనే అంటే 1947 లో ప్రారంభమైంది. ప్రథమ కావ్యం "సొరాబు" పద్యకావ్యం కావడం విశేషం. అలాగే 1961లో వచ్చిన "చంపూ వినోదిని పద్యకావ్యం ఆశు కవితా నైపుణ్యానికి అద్దం పడుతోంది. ఆ తర్వాత ఆయన సాహిత్య ప్రస్థానంలో పరిణామం చోటుచేసుకుంది. పద్యం, గేయం జమిలిగా సాగించి అటు సంప్రదాయాన్ని, ఇటు అభ్యుదయాన్ని ప్రకటించుకొన్నారు. 1960లో వచ్చిన 'పక్షులు'రెక్కలు విప్పి ఆకాశమంతెత్తెగిరి విశ్వమానవతావాదానికి శాంతిదూతల యినాయి. 1960లో వచ్చిన 'రుతుఘోష' పద్యకవిత్వానికి తలమానికంగా నిలిచిన కావ్యం. 1972లో వెలువడ్డ శేషేంద్ర శేషజ్యోత్స్న రచనతో ఆయన వచన కవితా ప్రస్థానం మొదలైంది. 1974లో వచ్చిన 'రక్త రేఖ' ఆంధ్రాంగ్లాల్లో విలసిల్లిన డైరీ. అదే సంవత్సరంలో వెలువడ్డ 'మండే సూర్యుడు' ఆయన కవితా ప్రస్థానాన్ని మలుపుతిప్పింది. 1977లో వచ్చిన 'గొరిల్లా'కావ్యం విప్లవ కవిత్వానికి పట్టుకొమ్మగా నిలిచింది. అదే సంవత్సరం వెలువడ్డ 'సముద్రం నాపేరు' కావ్యరచన అనుభూతికి అద్దం పట్టింది. 1980లో వచ్చిన 'ప్రేమలేఖలు కావ్యం అడుగంటని ప్రేమని నిలిపింది. వీటి అన్నింటికీ అనుబంధంగా "జనవంశమ్" కావ్యం శేషేంద్ర ప్రతిభకి పట్టం కట్టేదే. నదులన్నీ ప్రవహించి సముద్ర గర్భంలో కలసినట్టుగా 'ఆధునిక మహాభారతం' లో పూర్వపు కావ్యాలు సంగమించాయి.

కవిత్వతత్వం : కవిత్వానికి వస్తు స్వరూపాన్ని బట్టి రూపం, రూపాన్ని అనుసరించి స్వభావం ఉంటుందని, అదే కవిత్వతత్వమని శేషేంద్ర ప్రకటించారు. అయితే ప్రధానంగా మనిషి తత్వాన్ని కవిత్వ తత్వంగా మలచిన మహాకవిగానే

శేషేంద్ర శర్మ కనిపిస్తారు. దేశ పౌరుని ఆత్మకథే ఆ దేశ చరిత్ర అవుతుందని దాన్ని నిరూపించడానికే ఆయన "ఆధునిక మహాభారతం" రచించారు "నేను చెమట బిందువుని, కండల కొండల్లో ఉదయించే లోకబంధువుని" అంటూ స్వేద బిందువుని సృజన శక్తికి ప్రతీకగా నిలిపిన తాత్వికుడాయన. "మనిషి కండల్లోనించి ఒక భయంకర రాక్షసశక్తి సృష్టిస్తా, దాన్ని ఒక మహత్తర శిల్పంలా చెక్కి భూమిమీద నిలబెడతా" ననడంలో ఆయన ఆలోచనంతా దాగిఉంది. శ్రామికుని చెమట బిందువు సూర్యుని లాంటిది. "సూర్యుడు కిరణాల బండ్లు తోలుకొని వస్తున్నాడ"ని ఉత్పత్తి వర్గాల్ని రూపింపచేశారు. ఆయన కవిత్వాన్ని సూర్యకిరణాలతో మండించి గత చరిత్రని భస్మంచేసి నూతన చరిత్ర అధ్యాయాల్ని తెరిచాడు. "సింధువంత చరిత్ర నా పిడికిట్లో ఉన్నా, చెప్పకుండా మనిషిని చెక్కిన శిల్పిని" అంటూ కవి అంతరాత్మని ఆవిష్కరించుకొన్నారు. బాల్యంలోనే దోపిడీ వర్గాల మీద ద్వేషం పెంచుకొన్న ఆయన గుండె మండినప్పుడల్లా నిప్పులు చెరగుతారనే దానికి నిదర్శనంగా ఈ కవితా పాదాల్ని ఉదహరించక తప్పదు "ఈ దేశపు ప్రాచీన రేఖమీద సూర్యుడు ఉదయించకపోతే, మండేనా గుండె చీల్చి దానిమీద పెడతా, ఎర్రటి నాకండలతో ఎండలు కయిస్తా"నంటూ సూర్యుడై మండిపోతూనే శ్రామిక లోకానికి కొత్త సూర్యుణ్ణి సృష్టించారు. విప్లవ నినాదాల్ని కవిత్వంలో పలికించారే గానీ విప్లవ పంథాకు నిబద్ధమైన రాజకీయ ధోరణికి దాసోహమనలేదు. కవి అనేవాడు యావన్మందికి చెందిన బ్రతుకులకు బాధ్యుడంటారాయన. ఆయనకున్న స్వేచ్ఛ మన దేశానికున్న స్వేచ్ఛ. స్వీయ మార్గానుసరణం వల్లనే ఆయన ఏకాకిగా మిగిలారు. "నా కవిత్వం జెండాని ఎగురేయదు. కానీ నా చేతులు నా దేశపు ఖడ్గాలు" అంటూ నిర్మొహమాటంగా తన వైఖరి స్పష్టం చేశారు. "రష్యా గాదు, చైనా గాదు విప్లవం మాత్రం అజరామరం"అంటూ తనకున్న స్వేచ్ఛా నిబద్ధతని వెల్లడించారు. బహుశా ఆ తర్వాతనే "నక్సలైట్లు నిజమైన దేశ భక్తులు" అనే నినాదం ప్రచురితమైంది కావచ్చు.

దార్శనికత్వం : దార్శినికతలో యుగకర్తలని మించిపోయారు శేషేంద్ర శర్మ. ఆధునికత అనే దానిమీద ఆయనకి గొప్ప "విజన్" ఉంది. ఆయన దార్శనిక శక్తికిని కషోపలం. ఉపదేశాల వల్ల, ప్రబోధాల వల్ల సాహిత్యానికి మేలు జరగదని

తెలిసే ఆయన నూతన కవితా ప్రక్రియ ప్రయోగానికి పూనుకొన్నారు. వచన కవితా వాహికని ఉపయోగించి మహాకావ్యేతిహాసాన్ని సృజించే ప్రయత్నంలోంచి వెలువడిందే ఆధునిక మహాభారతం. ప్రపంచ జాతుల జీవితాన్ని దర్శించిన వాడైనందు వల్లే ఆ జాతుల్లోని మూలభూతమైన అంశాన్ని కావ్యేతిహాసానికి ఇతివృత్తంగా స్వీకరించారు. చరిత్ర రేపిన మనో గతాంశాలన్నీ వచన కవితా రూపంలో భాసించడం కావ్యానికున్న మరో విశిష్టత, గొప్ప దార్శనికుడయితే తప్ప వీటిని స్పృశించలేడు. ఆధునిక మహాభారతమనే కావ్యేతిహాసం మనల్ని మరో శకంలోకి నడిపించింది. సముద్రం ఇసుకని కోస్తున్నట్టు సన్నని అనుభవంతో మనస్సుని కోసుకుంటూపోయి నిలిచే ఉపన్యాసంలానే ఈ కావ్యేతి హాసం కూడా పాఠకుల మనసులని హాయిగా తొలచి ఆలోచింప చేస్తుంటుంది. ఆయన దృక్పథం ఏదైనా, పదికాలాలపాటు కవితా విలువలు నిలిచేలా సాహిత్యాన్ని పోషించారు మహాకవి శేషేంద్ర శర్మ.

–

రేపు శేషేంద్ర ద్వితీయ వర్ధంతి
30 మే 2009

*ఆంధ్రప్రభ* దినపత్రిక
*శుక్రవారం, 29 మే 2009*

19

# ప్రపంచ కవితా చక్రవర్తికి అక్షరపట్టాభిషేకం

## సన్మాన పత్రం

----

నవసహస్రాబ్దిలో ఈరోజు శేషేంద్ర తొలి పుట్టినరోజు. ఇది సహస్రాబ్ది తెలుగు కవితకు పుట్టినరోజు, కాలంవెంట పయనిస్తూ, కాలస్పృహతో కావ్యసృజన చేసినవారు దేశకాలాలకు అతీతంగా నిలిచివుండే హిమాలయాల్లాంటి ఋషులు. విశ్వజనీన కావ్యానికి నిలువెత్తు విగ్రహంగా విరాజిల్లుతున్న అలాంటి ఋషి మన శేషేంద్ర.

దార్శనికుడికి ప్రక్రియలన్నీ కరతలామలకం. అడగంగానే ఊడిగం చేస్తాయి. కవిత, సాహిత్య విమర్శ, వ్యాసం, కథ, నాటకం, మంత్ర తంత్ర శాస్త్రాలు – ఇలా స్పృశించిన ప్రతి ప్రక్రియలో అపూర్వ గాంభీర్యం, అరుదైన వైదుష్యం ఒక్క శేషేంద్రకే దక్కుతాయి.

శేషేంద్ర కవిత వెయ్యేళ్ల తెలుగు కవితకు ఒక సమగ్ర పరిణామ స్వరూపం. ముఖ్యంగా ఇరవైయవ శతాబ్దం కవితా పరిణామాలు ప్రపంచ ప్రజల సుఖదు:ఖాలు, కష్టనష్టాలు శేషేంద్ర కావ్యజగత్తుకు పంచభూతాలు, అనంత కాలప్రవాహంలో ఆయన కావ్యాలు సబ్‌మెరీన్‌లలా చిరకాలం నిలిచి వుంటాయి. సింద్‌బాద్ ఓడల్లా నిరంతరం పయనిస్తూ ఉంటాయి.

రామాయణ నైషధ కావ్యాలను శేషేంద్ర మంత్ర తంత్ర శాస్త్రాల పరంగా దర్శించి చెప్పిన షోడశి, స్వర్ణహంస వ్యాఖ్యానాలు మంత్ర తంత్ర శాస్త్రాలకు మణిమకుటాల్లాంటివి.

కవికి సామాజిక రాజకీయ పరిణామాలతో ఉన్న సన్నిహిత బాంధవ్యాన్ని శేషేంద్ర వ్యాసాలు వివరిస్తాయి. సోవియట్ రష్యా విచ్ఛిన్నమైనపుడు, ఇరాక్‌పై అమెరికా దాడిచేసినపుడు, రాజీవ్‌గాంధీ హత్య నేపథ్యంలో చెలరేగిన విధ్వంసకాండపై శేషేంద్ర రాసిన "ఎంతకాలం ఈ ఎండమావులు?" వ్యాసాలు శేషేంద్రలోని సున్నితమైన సునిశితమైన పాత్రికేయుడిని మనముందు ఉంచుతాయి.

ఇలా ఇంకా ఎన్నో చెప్పుకోవాలి. గుంటూరు సుబ్రహ్మణ్యం, అమ్మాయమ్మ పుణ్యదంపతుల పూజాఫలం శేషేంద్ర, "చండాలోపి మమ గురు:" అనే దళిత స్పృహతో రాసిన పద్యకావ్యంతో మొదలైన శేషేంద్ర కావ్యయాత్ర నిరుడు వెలువడిన "శబ్దంనుంచి శతాబ్దం వరకూ" సహస్రాబ్ది కవితాయాత్రకు ఒక మహా పరిణామ స్వరూపం.

"మానవతా సూర్యుడు, దళిత జీవుల మొరల్ని ఒరల్లో ఖడ్గాలుగా ధరిస్తున్నాడు...... మానవత నగ్నంగా ఉద్విగ్నంగా నూతన వ్యక్తీకరణ కోసం చూస్తోంది దిశాంచలాల్లోకి –" అన్న శేషేంద్ర ఒక్కడే సహస్రాబ్ది దార్శనిక కవి. ఈరోజు శేషేంద్రకు చేస్తున్న ఈ 75వ జన్మదిన సన్మానం సహస్రాబ్ది దార్శనిక కవితకు అర్పిస్తున్న నీరాజనం. ప్రపంచ కవితా చక్రవర్తికి తెలుగు నేలపై చేస్తున్న అక్షర పట్టాభిషేకం.

శ్రీత్యాగరాయ గానసభ
హైదరాబాద్
తేదీ : 20-10-2001

ఇట్లు
కిన్నెర ఆర్ట్ థియేటర్స్
నృత్యకిన్నెర

నా కోర్కెలు శిఖరాల మీద నుల్చోఉన్న దేవాలయాలు; నేను నేలమీద నడుస్తున్న బాటసారిని.

ఎక్కడికో నిశ్శబ్ద నిశీథ కుహరంలోకి పోయి ధ్యానం చేసుకుందామని ఉంది, ఎవ్వరూ లేని దేవాలయానికి – చివరికి నా ఏకాంతానికి భంగం కలిగించే దేవుడు కూడా లేని దేవాలయానికి!

ఇంత అందమైన ఒక్కమాట పొందడానికి నా ఆత్మను ఇనుప గునపాలతో ఎంతలోతుకు త్రవ్వానో నీకు తెలుసా?

ఎగిరే పక్షుల వెంబడి పరుగులెత్తాను భూమికి నా కాళ్ళ గాయాలతో రక్తాంకితాలర్పిస్తూ

పూల భిక్షువుల్లో కలిసిపోయి అడవుల రంగుల్లో మునిగి తపస్సులు చేశాను.

ఆర్కిటిక్ భూములకు తమ శరీరాల కండరాలు రుద్దుతూ వచ్చిన హోరుగాలులతో భుజాలు కలిపి బొంగురు గొంతులు అభ్యసించాను.

కఠోర తుఫానులతో నన్ను కలిపి ఊదేసుకున్నాను సముద్రాల్లోకి కొండల ఒడి గుడిగా చేసుకుని చివరకు దేవుడ్నయ్యాను.

ఇప్పుడు శబ్దాలు శిరస్సుల్ని వెల్తురు బింబాలతో అలంకరించుకుని గుంపులు గుంపులుగా ఆకాశపు నీలివీధుల్లో నిలిచాయి, నన్ను ఒక వింతసంతోషంతో చూస్తూ–

కానీ నేనిప్పుడూ నిశ్శబ్ధంలో మునిగి ఉన్నాను. ఈ నిశ్శబ్దం ఎంత నిశ్శబంగా ఉందో ఎవరికి తెలీదు; నాకిప్పుడు సూర్యోదయాల్లేవు సూర్యాస్తమయాల్లేవు రంగులు లేవు రాగాలు లేవు; ఇంద్రియాలెరిగిన అనుభూతులేవీ లేవు–

# పారాయణానికైనా, పరిశీలనకైనా 'షోడశి'

వాల్మీకి కవితా లక్షణాలు ఎందరి రచనలకు మార్గదర్శకాల య్యాయి? వ్యాసుడు కూడా వాల్మీకి రచనావైభవాన్ని వాడుకున్నాడా? రామాయణంలో ఎన్ని రహస్యాలున్నాయి? అశోకవనంలో రాక్షసి త్రిజటకు వచ్చిన కల గాయత్రీ మంత్ర అర్థమా? సుందరకాండకు వాల్మీకి ఆ పేరెందుకు పెట్టినట్టు? ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు సమాధానం ఇస్తుంది గుంటూరు శేషేంద్ర శర్మ రాసిన 'షోడశి' పుస్తకం. ఇదివరకు వచ్చిన పుస్తకమే అయినా ఇప్పుడు మళ్లీ కొత్తగా విడుదలైంది. వాల్మీకి మంత్రశాస్త్ర రహస్యాలను పొదిగి రామాయణ రచన చేశారని అడుగడుగునా నిరూపిస్తూ సాగుతుందీ రచన. సీతాదేవిని కుండలినీ శక్తికి, పరావిద్యకు ప్రతీకగా తీసుకున్న వాల్మీకి రామాయణం ద్వారా బైటికి రాముడి కథను చెబుతూ, నిగూఢంగా శ్రీవిద్యను బోధించాడని నిరూపిస్తారు శేషేంద్రశర్మ. ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించాలనుకున్నవారికి రామాయణం ఎన్ని రహస్యాలను తెలియజేస్తుందో ఉదాహరణల ద్వారా వివరిస్తుందీ రచన. 'ఒక దేశపు జెండాకున్నంత పొగరుంది నాకు' అనగలిగిన సాహసి శేషేంద్రశర్మ. జన కవిగా పేరుపొందిన ఆయన తన ఉపాసనాబలానికి సూక్ష్మ పరిశీలనా దృష్టిని జోడించి రాసిన పుస్తకం ఇది. భక్తిగా పారాయణం చేసేవారయినా, శ్రద్ధగా పరిశోధన చేసేవారయినా – రామాయణం గురించి, అందులోని రహస్యాల గురించి మరింత కూలంకషంగా తెలుసుకోవడానికి 'షోడశి'ని క్షుణ్ణంగా చదవాలి.

ఆంధ్రజ్యోతి దినపత్రిక
ఆదివారం
28 జూలై 2013

# An Indian Poet - Prophet



*"In his 1840 feature entitled "The hero as poet" Thomas Carlyle defines a poet's role gloriously. Carlyle maintains that the poet-prophet speaks to the noble, the pure; the type for all times and places. Seshendra Sarma, the rebel poet of Andhra Pradesh is an example of such an Indian poet-prophets, the "Spirits Fierie", who drive the dead thoughts over the universe like withered leaves and quicken the birth of a new, better tomorrow.*

*Seshendra Sarma, born in 1927... a highly educated and conscious poet with a marked academic and bureaucratic profile........ is the Revolutionary Poet Prophet. His poetry celebrates the clarion-call of resistance...."*

**- The New Indian Express**
*March 12, 1999*

